క్లుప్తంగా

కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి



బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్న మాజీ మంత్రి సురేష్

కొండపి: కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు డాక్టర్ ఆదిమూలపు సురేష్ హెచ్చరించారు. పట్టా భూమిలో నిర్మించుకున్న రచ్చబండను కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కూల్చివేయగా మంగళవారం ఆయన గ్రామానికి బాధితులతో మాట్లాడారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ పటిష్టంగా ఉన్న గ్రామాలపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతుందని, ఇందుకు నిదర్శనం జాళ్లపాలెం గ్రామమేనన్నారు. పార్టీ మండల కన్వీనర్ బచ్చల కోటేశ్వరరావు, జరుగుమల్లి కన్వీనర్ ఎన్నిక శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చిరెడ్డి, సర్పంచ్ భువనగిరి సత్యనారాయణ, పెద్దిరెడ్డి, వసంతరావు, రవీంద్రారెడ్డి, సుల్తాన్, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సింగరాయకొండలో కోళ్ల పంచాయితీ

సింగరాయకొండ: మండలంలోని ఊళ్లపాలెంలో కోడి పందేల వ్యవహారం పొలిటికల్ వర్సెస్ పోలీస్‌గా మారింది. గ్రామంలో కోడిపందేలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి చేశారు. దాడిలో ఐదుగురు పందెంరాయుళ్లను అరెస్టు చేసి 5 పందెం కోళ్లు, రూ.46 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అయితే కోడిపందేల నిర్వాహకులంతా టీడీపీ సానుభూతిపరులు కావడంతో వారిని విడిచిపెట్టారు. కేసు నమోదు చేసే విషయంలో కూడా పోలీసులు తాత్సారం చేస్తున్నట్లు ప్రచారం సాగింది. దీనిపై ఎస్సై బి.మహేంద్రను వివరణ కోరగా పాకల–ఊళ్లపాలెం మధ్య కోడి పందేలు జరుగుతున్నాయన్న సమాచారంతో తాను అక్కడకు వెళ్లడంతో పందెంరాయుళ్లు అక్కడ నుంచి పారిపోయారని తెలిపారు. సంఘటనా ప్రాంతంలో రెండు కోళ్లు దొరకడంతో వాటిని స్టేషన్‌కు తీసుకువచ్చానని, ఆ సమయంలో సోమరాజుపల్లి గ్రామానికి చెందిన ఉత్తుపల్లి రమేష్ ఉండటంతో అతనికి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించానని ఎస్సై వివరించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

పీసీపల్లి: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఎస్సై కోటయ్య అన్నారు. మండల పరిధిలోని పెదయిర్లపాడు పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.


210 బేళ్లు తిరస్కరణ



కొండపి కేంద్రంలో బేళ్లను కొనుగోలు చేస్తున్న వ్యాపారులు

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వేలంలో 210 బేళ్లు తిరస్కరణకు గురైనట్లు వేలం నిర్వహణ అధికారి జి. సునీల్‌కుమార్ తెలిపారు. క్లస్టర్ పరిధిలోని కామేపల్లి, పచ్చవ గ్రామాలకు చెందిన రైతులు 1160 బేళ్లను తీసుకురాగా 950 బేళ్లను కొనుగోలు చేశారు. గరిష్ఠ ధర రూ.280, కనిష్ఠ ధర రూ.160, సరాసరి ధర రూ.223.89గా నమోదైంది.

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో నిర్వహించిన వేలంలో 165 బేళ్లను వ్యాపారులు తిరస్కరించారు. రైతులు 882 బేళ్లను తీసుకురాగా 717 బేళ్లను కొనుగోలు చేశారు.



టంగుటూరు వేలం కేంద్రంలో ..

సమ్మెను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న కేజీ మస్తాన్

కొండపి: దేశవ్యాప్తంగా 9వ తేదీన నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కేజీ మస్తాన్ అన్నారు. సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం కరపత్రాలు పంపిణీ చేశారు. కేజీ మస్తాన్, సీఐటీయూ నాయకులు రూబేస్, వందనం, చంద్రశేఖర్, చిన్న బ్రహ్మయ్య, కొండయ్య, బ్రహ్మయ్య, శివ, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల హృదయాల్లో వైఎస్సార్



మద్దిపూడి: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు



సింగరాయకొండ: కందుకూరు రోడ్డు సెంటర్లో కేక్ కట్ చేసి తినిపిస్తున్న మాజీ మంత్రి డాక్టర్ సురేష్



కొండపిలో కేక్ కట్ చేస్తున్న నేతలు

సింగరాయకొండ: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగించిన గొప్ప మహా నాయకుడు వైఎస్సార్ అని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. స్థానిక కందుకూరు రోడ్డు సెంటర్, బాలయోగినగర్ వైఎస్సార్ ఆర్చి, సుందర్‌నగర్, మూలగుంటపాడు, పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయని కొనియాడారు. తండ్రికి తగ్గ తనయుడుగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అమ్మ ఒడి, రైతు భరోసా పథకాలు కూడా అదే విధంగా ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడటం వైఎస్సార్, జగనన్న లక్షణమైతే, ప్రజలను మోసగించడం చంద్రబాబు నైజమని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంపై ఏడాదిలోనే తిరుగుబాటు ప్రారంభమైందన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలయోగినగర్ వైఎస్సార్ ఆర్చి వద్ద దుస్తులు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మసనం వెంకట్రావు, ఇంటలెక్చువల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, మండల యవజన విభాగం అధ్యక్షుడు కోమిట్ల వెంకారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గొల్లపోతు గోవర్ధన్, పాకనాటి రమణారెడ్డి, సోమిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు. శానంపూడిలో మాదాల నారాయణ, అడకా శ్రీరాములు ఆధ్వర్యంలో, పాకల, ఊళ్లపాలెం, తదితర గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. నాయకులు చొప్పర వెంకన్న, రాపూరి ప్రభావతి,పఠాన్ రియాజ్, కె నరేంద్రరెడ్డి, షేక్ మహమ్మద్ భాషా, జిల్లా నాయకులు షేక్ సుల్తాన్, పాడిబండ్ల కోటేశ్వరరావు, పాలూరి శ్రీనివాసులరెడ్డి, చుక్కా కిరణ్‌కుమార్, యనమల మాధవి, గాదంశెట్టి గుప్తా, షేక్ నౌషాద్, గోళ్లమూడి అశోక్‌కుమార్‌రెడ్డి, కేశవరపు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు: వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని స్థానిక బొమ్మల సెంటర్‌తో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎం నిడమానూరు, మల్లవరప్పాడులో పార్టీ మండల అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, కొణిజేడులో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఈదా వెంకటరెడ్డి వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. కొణిజేడులో అన్నదానం ఏర్పాటు చేశారు. పుట్టా వెంకట్రావు, కొమ్ము సురేంద్ర, దేవరపల్లి వరుణ్, దుగ్గిరాల పేర్రాజు, పేరూరి కమలాకర్, పులిచర్ల కోటయ్య, పందిటి అశోక్, గవతకట్ల వెంకీ, దావులూరి సునీల్, పమ్మి సుబ్బారెడ్డి, బుర్రా అంకరాజు, వెంకటరెడ్డి, చక్రారెడ్డి, మల్లవరపు రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జరుగుమల్లి(సింగరాయకొండ): మండలంలోని జరుగుమల్లి, కె.బిట్రగుంట, చింతలపాలెం, సాదువారిపాలెం, చిర్రికూరపాడు గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ సెంటర్‌లో బూసిరెడ్డి ఆధ్వర్యంలో,



జరుగుమల్లిలో వైఎస్సార్ జయంతి వేడుకలు

బస్టాండ్ సెంటర్‌లో దుంపా అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. కేక్ కట్ చేసి అన్నదానంచేశారు. పార్టీ మండల అధ్యక్షుడు పిన్నిక శ్రీనివాసులు, నాయకులు కనపర్తి శేషారెడ్డి, బత్తిన మనోహర్, దగ్గుమాటి వెంకట నరసారెడ్డి, పుట్టా అంజిరెడ్డి, సర్పంచ్ కె. పున్నారావు, నాగినేని భాస్కర్, దగ్గుబాటి శంకరరెడ్డి, శేషారెడ్డి, దగ్గుమాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కొండపి: వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని మండల కార్యాలయం ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పార్టీ మండల కన్వీనర్ బచ్చల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. మాజీ మండల కన్వీనర్ అరికట్ల కోటిలింగయ్య, మాజీ జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, నియోజకవర్గ ఇంటలెక్చువల్ అధ్యక్షుడు భువనగిరి సత్యనారాయణ, కల్చరల్ వింగ్ అధ్యక్షుడు, ఆళ్ల శ్రీనివాసరెడ్డి, షేక్ సుల్తాన్, రవీంద్రారెడ్డి, మేడిద ఈశ్వరమ్మ, వర్లా కోటి, బాలిశెట్టి కోర్నెలు,నజీర్, మారెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మోపర్తి నారాయణ, రామయ్య, రమణారెడ్డి, సుబ్బారావు,శేఖర్ రెడ్డి, హరి నారాయణ ,చిన్నబ్బి, చిన్న వసంతరావు



టంగుటూరులో కేక్ కట్ చేస్తున్న చింతపల్లి హరిబాబు

తదితరులు పాల్గొన్నారు. కట్టావారిపాలెంలో బొక్కిసం సుబ్బారావు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ కోటరాజు, కోటపాటి చంద్ర పాల్గొన్నారు. స్థానిక సచివాలయం వద్ద బీసీ సెల్ అధ్యక్షుడు వై వీర వసంతరావు ఆధ్వర్యంలో, పెట్లూరులో చిన్నపరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. బాలకోటిరెడ్డి బ్రహ్మారెడ్డి, గుజ్జుల బాలకోటిరెడ్డి, ఎంపీటీసీ కోటి రత్నం మాలకొండ రెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కె.ఉప్పలపాడులో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం చేశారు.

మద్దిపూడి: వైఎస్సార్ జయంతి వేడుకలు మండలంలోని కూచిపూడి, మద్దిపూడి, చిమట, గుండ్లసముద్రం, రాజుపాలెం, చిలంకూరు, ధర్మవరం, గార్లపేట, తంగెళ్ల గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఇనుకొల్లు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మద్దిపూడి, కూచిపూడి బస్టాండ్ సెంటర్‌లోని



కొణిజేడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు

వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు ఇనుకొల్లు సుబ్బారెడ్డి, జిల్లా జాయింట్ సెక్రటరి మాచేపల్లి నాగయ్య, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు బొల్లినేని నాగేశ్వరరావు, బోద రమణారెడ్డి, వనిపెంట మల్లికార్జురెడ్డి, ఇనుకొల్లు మాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు: వైఎస్సార్ జయంతి వేడుకలను పురస్కరించుకొని మండలంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి, ఉపాధ్యక్షుడు కాటా మల్లికార్జున, గడ్డం మాల్యాద్రి, యూత్ అధ్యక్షుడు గురుబ్రహ్మం, పల్లపోలు బాలకోటి రెడ్డి, కనపర్తి గోవిందమ్మ, కాటా మాధవరావు, పల్నాటి వెంకటేశ్వర రెడ్డి, గొడపేరు విజయ్, వంశీకష్ణ, సర్పంచులు అనుమోలు ప్రసాద్, మార్తాల వెంకటేశ్వర రెడ్డి, ఐటీ వింగ్ యర్రా రామకష్ణ, మండల ప్రధాన కార్యదర్శి చల్లగోలు తిరుపతి స్వామి, పచ్చవ వంశీకష్ణ, నేలపాటి మాధవరావు, సాదు మధు, గడ్డం వేణుబాబు, దేవరపల్లి యశ్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ యాదవ్, ఇతర నేతలు



సీఎస్‌పురంలో కేక్ కట్ కోస్తున్న నేతలు



పామూరులో కేక్ కట్ చేస్తున్న నేతలు



పీసీపల్లి: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

కనిగిరిరూరల్: పేదల హృదయాల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ అన్నారు. మహానేత వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని మాచవరంలో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి అల్పాహారం ఏర్పాటు చేశారు. కొత్తూరులో, చెక్ పోస్టు వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. పార్టీ పాతూరు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. గార్లపేట రోడ్డులోని, చింతలపాలెంలోని వైఎస్సార్ విగ్రహాలకు దద్దాల నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ పేద వర్గాల జీవితాల్లో సంక్షేమ పథకాలతో వెలుగులు నింపిన మహానేత డాక్టర్ వైఎస్సా రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడన్నారు. పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప నేత వైఎస్సార్ అని కీర్తించారు. పాతూరు యువకులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 60 మంది రక్తదానం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, సీహెచ్ సాల్మన్ రాజు, పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని సుజాత, ఎం నాగమణి, వైస్ చైర్మన్లు లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, ఆర్ మాణిక్యరావు, ఆవుల భాస్కర్‌రెడ్డి, కటికల వెంకట రత్నం, సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, రహీం , తూము వెంకట కృష్ణారెడ్డి, స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, పార్టీ రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు మండాది కృష్ణారెడ్డి, డాక్టర్ ఎస్‌కే రసూల్, ఆవుల కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర నేతలు పాల్గొన్నారు.

పామూరు: వైఎస్సార్ జయంతిని స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ చాంద్‌బాషా వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పామూరుతో పాటు రావిగుంటపల్లె, వగ్గంపల్లె, దూబగుంట్ల, ఇనిమెర్ల, మోపాడు, లక్ష్మీనరసాపురం, బొట్లగూడూరు, అయ్యవారిపల్లె, కంబాలదిన్నె గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ ఏసురత్నం, కో ఆప్షన్ నాయబ్‌రసూల్, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్, ఎలికా అచ్చయ్య, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, చల్లా సుబ్బారావు, చెనికల శ్రీనివాసులు, షేక్.గయాజ్, మిరియం రామారావు, తాతపూడి రాము, బారాషరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): పేదల హృదయాల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని మాజీ ఎమ్మెల్యే, పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకుడు కదిరి బాబూరావు అన్నారు. మండలంలోని కోవిలంపాడులో వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. పార్టీ



రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేస్తున్న దద్దాల, నేతలు

మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, ఎంపీటీసీ గోను వెంకటేశ్వరరెడ్డి, గోను చంద్రశేఖర్‌రెడ్డి, ఎలికా నాగేశ్వరరావు, గోను రాజశేఖర్‌రెడ్డి, చోడ ఆదినారాయణ, శ్రీనివాసులు, నునాన నరాయణ, ఇరగని మాధవరావు, ఖాదర్‌బాషా, జైలా పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): స్థానిక పార్టీ కార్యాలయంతో పాటు డీజీపేటలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, పార్టీ మండల అధ్యక్షుడు పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌లు వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, టీయూసీ జిల్లా అధ్యక్షుడు మితికాల గురవయ్య, భూమిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి వెంకటయ్య, సీహెచ్.రాధాకృష్ణారెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, బత్తుల దేవరాజ్, మన్నేపల్లి పెద్దన్న, సిద్దు వెంకటరెడ్డి, బసివి చంద్రశేఖర్, ఎం అటేలయ్య, గోను చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. డీజీపేటలో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. టీయూసీ జిల్లా అధ్యక్షుడు మితికాల గురవయ్య, ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి, మేకల బాలుయాదవ్, సర్పంచ్ బొట్లా చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని వేములపాడు, మోరవారిపల్లి, సీతారాంపురం, లింగంగుంట్ల, మహమ్మందాపురం , హాజీపురం, గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హనుమంతునిపాడులో పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయంబలరామిరెడ్డి, రైతు సంఘ మండల అధ్యక్షులు శ్యామల సాంబిరెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, సర్పంచ్ సంఘ అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర నేతలు పాల్గొన్నారు.

పీసీపల్లి: వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి ఆధ్వర్యంలో బీసీపల్లి, నేరేడుపల్లి,



కోవిలంపాడులో విగ్రహానికి నివాళులర్పిస్తున్న కదిరి బాబూరావు, నేతలు



డీజీపేటలో కేక్ పంచిపెడుతున్న ఎంపీపీ



హెచ్‌ఎంపాడు: కేక్ కట్ చేస్తున్న నేతలు

పెదయిర్లపాడు, శంకరాపురం పిల్లివారిపల్లి, మురుగుమ్మి గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఎంపీపీ అత్యల జఫన్యా, ఓకే రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ పోలు జయరాం రెడ్డి, ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి, యారవ నరసింహం, కొండ్రు నరసింహారావు, ఎర్రం రెడ్డి మోహన్ రెడ్డి, లింగాలదిన్నె నరసింహారెడ్డి, వెంకట్రావు, సుదర్శనం పాల్గొన్నారు.

సమావేశాన్ని జయప్రదం చేయండి



నాయకులతో కలిసి ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆదిమూలపు సురేష్

కొండపి: బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11వ తేదీన కొండపిలో నిర్వహించే వైఎస్సార్ సీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ పిలుపునిచ్చారు. సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మేనిఫెస్టో రీ కాలింగ్ కార్యక్రమాన్ని 11వ తేదీ ప్రారంభిస్తున్నామని, అనంతరం మండల స్థాయి, గ్రామస్థాయి కార్యక్రమాలను ప్రారంభిస్తాన్నారు. కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కమిటీలను నియమిస్తున్నామని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. మండల కన్వీనర్లు బచ్చల కోటేశ్వరరావు,చింతపల్లి హరిబాబు పిన్నిక శ్రీనివాసులు, దుద్దుకుంట మల్లికార్జునరెడ్డి, ఇంకొల్లు సుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చిరెడ్డి, స్టేట్ యూత్ వింగ్ జోనల్ ప్రెసిడెంట్ మారెడ్డి వెంకటాద్రిరెడ్డి, పొన్నలూరు జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, మాజీ జేసీయస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

కొండపి: దుకాణదారులు గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కొండపి ఎస్సై ప్రేమ్‌కుమార్ అన్నారు. కొండపిలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు కళాశాలలో సమీపంలోని దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఏఎస్సై కోటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డెంగీపై అవగాహన అవసరం

పీసీపల్లి: డెంగీపై అవగాహన అవసరం అని డాక్టర్ యశ్విత, మంజుల అన్నారు. స్థానిక పీహెచ్‌సీ నుంచి వైఎస్సార్ సెంటర్ వరకు డెంగీపై అవగాహన ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ప్రసాద్ రెడ్డి, భాగ్యవాణి, సంధ్య కుమారి, జకరయ్య, ప్రతాపు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



మానవహారంగా ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది